జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
గురువారం 10,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10



## 34వ డివిజన్ శివనగర్ లో క్రియాశీల సభ్యుల సమావేశం

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ తూర్పు ఏప్రిల్ 09 ప్రజాజ్యోతి**

వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34వ డివిజన్ లోని బిజెపి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన పార్టీ బలోపేతంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ క్రియాశీల సభ్యులను ఉద్దేశించి భారతీయ జనతాపార్టీ ఈ 65 సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందింది వివరించారు. స్థానికంగా బిజెపి బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమవుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని సూచించారు. శివనగర్ లోని తాగునీటి సమస్య, పలు అభివృద్ధిలపై, డివిజన్ సమస్యలపై పోరాటం చేయాలని సూచించారు.

# పోరుగడ్డపై.. గులాబీ బాస్ ఫోకస్..!






- గులాబీ దళపతి మాస్టర్ ప్లాన్..! గులాబీమయం కానున్న వరంగల్
- ఈనెల 27న ఎల్కతుర్తిలో రజతోత్సవ బహిరంగ సభ
- 10 లక్షల మందితో కెసిఆర్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లు
- సిరికొండ బోయినపల్లి,ఎర్రబెల్లి,వోడితల,దాస్యం, పల్లా చల్లా మాస్టర్ ప్లాన్..!
- కెసిఆర్ ఉపన్యాసం పై తీవ్ర ఉత్కంఠ..!
- ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమైన బిఆర్ఎస్ పార్టీ..!




**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :**

సింహం పంజా విసరాలంటే.. ఒక అడుగు వెనక్కి వేసి..! పంజా పవర్ ఏంటో చూపిస్తుంది. అలాగే రాజకీయాల్లో పరిస్థితులను బట్టి ఆచితూచి అడుగులు వేసి,కాలం కలిసి రానప్పుడు మౌనంగా ఉండి, కాలం కలిసి వచ్చేటప్పుడు కసితో ముందడుగు వేస్తారు. ప్రభుత్వం కొలువుదీరిన కొంతకాలం తర్వాత ప్రజల వ్యతిరేకత బయటపడదు అలాంటి సందర్భాన్ని పసిగట్టి ప్రజల్లోకి వెళ్లాలంటే రాష్ట్ర రాజకీయాల్లో ఆయన సుప్రసిద్ధుడు. ఉద్యమ స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షను నెరవేర్చి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి చావు నోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించిన నేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. రాజనీతిజ్ఞుడు,కోవిదుడు అయినా కెసిఆర్ ప్రభుత్వం మారిపోయాక కొంతకాలం పరిస్థితులను గమనిస్తూ ఉండిపోయారు. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను పసిగట్టి సింహంలా పంజా విసిరేందుకు ఈనెల 27న ఉమ్మడి వరంగల్ జిల్లాని గులాబీ దళపతి గులాబీమయం చేయడం కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు ఉన్న వ్యతిరేకత ఇచ్చిన హామీలు,మేనిఫెస్టో విఫలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో కేసీఆర్ పార్టీని మళ్ళీ నిలిపేందుకు పెద్ద వ్యూహమే రచించినట్లు తెలుస్తుంది. ఈనెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతలు సిరికొండ మధుసూదనా చారి ఎర్రబెల్లి దయాకర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి,దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యే సతీష్, చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్ రెడ్డి, రైతు విమోచన సమితి మాజీ అధ్యక్షులు నాగూర్ల వెంకన్న ఇతర పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ మాస్టర్ ప్లాన్ వివరించారు. సమావేశంలో సూచించినట్లుగా కేసీఆర్ కనుసన్నల్లో 10 లక్షల మందితో ఉమ్మడి కరీంనగర్ జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి నల్గొండ జిల్లా, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలతో 25 సంవత్సరాల పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని సూచించారు.

వివరాలు 2





## 34వ డివిజన్ శివనగర్ లో క్రియాశీల సభ్యుల సమావేశం

ఎన్నికలపరంగా, సంస్థాగతంగా బిజెపి అభివృద్ధి, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన పరివర్తన, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి నేతృత్వంలో గత 10 సంవత్సరాలలో వికసిత్ భారత్ దిశగా ప్రయాణం అనే అంశాలపై సుదీర్ఘంగా ఉపన్యాసించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు సుంచు కేషవ్, సిద్దోజ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవిల్లి సునీల్ మరియు క్రియాశీలక సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, వివిధ మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఇల్లంద లో చలివేంద్రం ప్రారంభోత్సవం




**వర్ధన్నపేట ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఎస్ సి కాలని వద్ద బాలవికాసా ఆధ్వర్యంలో గొడిశాల రాంసాయి జ్ఞాపకార్థం. వేసవి కాలం దృష్ట్యా చలివేంద్రన్ని ప్రారంభించిన రాంసాయి ఫౌండర్ మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్ ,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ,జోగుల కుమారస్వామి, పెద్దగోని కవిరాజు,అందె కృష్ణమూర్తి,సాతుపెల్లి అయిలయ్య, బాలవికాస సిబ్బంది అనురాధ, స్వరూపా,సారమ్మ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బంగ్లాపల్లె ఫీడర్ లో విద్యుత్ అంతరాయం

**గణపురం ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** గణపురం మండలం బంగ్లాపల్లి గ్రామ ఏరియాలో 11కేవీ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తులు చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:30 గంటల నుండి మధ్యానం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని విద్యుత్ ఏఈ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అత్యధికంగా కార్యకర్తలు తరలి రావాలి

### – మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**ఐనవోలు ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):**



ఐనవోలు మండల స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 27 రోజున జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు మండలం నుండి 3000 మందిని తరలించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినారు. కేటీ రామారావు ఫోన్లో మాట్లాడుతూ... వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఐనవోలు మండల కమిటీ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కన్వీనర్ గా కొండపర్తి గ్రామానికి చెందిన తంపుల మోహన్ ని మండల కార్యనిర్వాన అధ్యక్షునిగా పెరుమళ్ళ గూడెం గ్రామానికి చెందిన తక్కలపల్లి చందర్రావు ని దయాకర్ రావు ఏకగ్రీవంగా ప్రకటించారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇన్చార్జిలను నియమించడం జరిగింది అయినవోలు–కావేటి స్వామి, పంతిని –ఉస్మానాలి, కక్కిరాల పెల్లి–పల్లకొండ సురేష్, పున్నేలు– గడ్డం రఘువంశి, ఓంటిమామిడిపల్లి– తీగల లక్ష్మణ్ గౌడ్, లింగమవారిగూడెం ఉడుతగూడెం– కట్కూరి రాజు, నందనం రెడ్డిపాలెం–బరిగెల సదానందం, పెరుమల గూడెం– పట్టాపురం ఎల్లా గౌడ్, రామ్ నగర్ –దుపెల్లి కొమురయ్య,కొండపర్తి –ఎండి గుంశావళి,ములకలగూడెం– కర్టూరి రాజు, నరసింహుల– గూడెం శ్రీరామ సతీష్,వనమాల కనపర్తి– భూపాల్ రెడ్డి,వీరిని గ్రామ ఇన్చార్జర్గా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జులు ఇండ్ల నాగేశ్వరరావు, గుజ్జ గోపాలరావు, గ్రామాల అధ్యక్షులు బూతు కన్వీనర్లు మండల స్థాయి నాయకులు జిల్లాస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరుగడ్డ పై గులాబీ బాస్ ఫోకస్..!

**కెసిఆర్ ఉపన్యాసం పై తీవ్ర ఉత్కంఠ..!**

ఇన్ని రోజులు మౌనంగా అన్ని ఉపేక్షిస్తున్న కేసీఆర్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభలో ఏం మాట్లాడతారో అన్న విషయం ప్రస్తుతం ప్రజల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రజల వ్యతిరేకతను కూడగట్టి ప్రభుత్వంపై విమర్శలు చేసే పరిస్థితులు ఉన్నాయని కొందరు విశ్లేషకుల వాదనలు రైతుబంధు, 24 గంటల కరెంట్, కళ్యాణ లక్ష్మి, ఇతర పథకాలు కెసిఆర్ ప్రభుత్వంలో అమలైనట్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు కాకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు. ఇలాంటి సందర్భంలో కేసీఆర్ వ్యాఖ్యలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర ప్రభావం చూపనున్నాయి.

**కెసిఆర్ సభకు 10 లక్షల మంది..!**

ఎల్కతుర్తి లో నిర్వహించే 25వ రజతోత్సవ సభ కేసీఆర్ కు కలిసి రానుందా... ! అయితే ఈ మండలం ఒకప్పుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొనసాగగా పునర్విభజనలో భాగంగా హనుమకొండ జిల్లాకు బదిలీ కాబడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పూర్వ వైభవం రావాలంటే ఈ మండలం ప్రత్యేక మండలంగా మారింది. దీంతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ పునర్నిర్మానంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. అందుకే ఎంత వీలైతే అంతమందిని తరలించేందుకు కార్యకర్తలను మాజీ మంత్రులను ఎమ్మెల్యేలను కేసీఆర్ ఆదేశించారు. దీంతో బహిరంగ సభ సూపర్ హిట్ కావడం ఖాయమని విశ్లేషకులు వివరిస్తున్నారు.

**సంక్షేమ పథకాలపై కేసీఆర్ వ్యూహం..!**

ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను అందించి,ప్రజల మన్ననలు పొందే ప్రభుత్వాలు అప్పుడప్పుడు తప్పులు జరుగుతూ ఉంటాయి. అలాంటి తప్పులే కాంగ్రెస్ పార్టీకి శాపంలా మారనున్నాయా.. అంటే అవుననే సమాధానం చెప్పాల్సి వస్తుంది. కళ్యాణ లక్ష్మి పథకంతో తులం బంగారం హామీ, 24 గంటల నాణ్యమైన విద్యుత్, రైతుబంధు విడుదలలో జాప్యం, వ్యవసాయానికి సాగునీరు అందించకుండా విఫలం, దళిత బంధు పథకం ఇతరత్రా పథకాలపై కేసీఆర్ మాస్టర్ ప్లాన్ రెడీ చేసుకున్నారట. ప్రభుత్వ విఫలాన్ని కెసిఆర్ ప్రభుత్వంలో అందించిన సేవలను గుర్తు చేసి ప్రజలను మెప్పించే పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ఈనెల





27న వరంగల్ గడ్డపై జరిగే 25 సంవత్సరాల గులాబి రజతోత్సవ సభతో కెసిఆర్ మరోసారి ప్రజల మన్ననలు పొందే పరిస్థితులు పుష్కలంగా ఉన్నట్లు విశ్వసినియ వర్గాల సమాచారం. కెసిఆర్ సభ విజయవంతంతో పార్టీ నేతలు మళ్లీ ఫామ్ లోకి వచ్చి నూతన ఉత్సాహంతో ముందుకు సాగే అవకాశాలున్న తరుణంలో కేసీఆర్ కూడా ఈ సభను ప్రెస్టీసీఎస్ గా తీసుకొని సభ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఉద్యమ పార్టీగా పేరుగాంచి బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ కార్యకర్తలు, నేతలు కేసీఆర్ వెంట నిలబడి తెలంగాణను తెచ్చుకొని తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరు కెసిఆర్ సభకు రావాలని వరంగల్ జిల్లాలోని నేతలు పెద్ద ఎత్తున ప్రజలకు పిలుపునిస్తున్నారు.

# ఈనెల 17న తుడుందెబ్బ చలో ఇల్లందు పిలుపు

**- ఎస్టీ వర్గీకరణ కోసం కమీషన్ ఏర్పాటుకై తుడుం దెబ్బ బహిరంగ సభ**

**- ఆదివాసీ తుడుందెబ్బ బహిరంగ సభను విజయవంతం చేయండి**

**- తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ ఆదివాసీ**

**ములుగు జిల్లా బ్యూరో ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని నాయకపోడ్ గూడెంలో నాయకపోడ్ దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి గాలి సమ్మయ్య నాయకపోడ్ ఆధ్వర్యంలో ఛలో ఇల్లందు ఆదివాసీ బహిరంగసభ కర పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా నాయక పోడ్ దెబ్బపోలిట్ బ్యూరో సభ్యుడు బొల్లెం సారయ్య నాయక పోడ్ తుడుందెబ్బ రాష్ట్రకార్యదర్శి చింత కృష్ణ ఆదివాసీ హాజరై మాట్లాడుతూ.. పద్మశ్రీమంద కృష్ణ మాదిగ పోరాటంతో గత ఏడాది ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఎస్సీ,ఎస్టీ ఉప కులాల్లో వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణపై కమీషన్ నియమించాలని షెడ్యూల్డ్ తెగలలో విద్యాఉద్యోగ సంక్షేమ ఉపాధి, రాజకీయాల్లో ఒకేవర్గానికి సంబంధించిన వారు రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఉద్యోగ అవకాశాల్ని పొందుతున్నారని,33తెగల్లో ఉన్న అత్యంత వెనుక బడిన ఉన్న ఆదివాసీకోయ, గోండు కులాలకు ఉప కులాలైన ఆదివాసీ నాయక పోడ్ లు నష్టపోతున్నారని అన్నారు. ప్రధానంగా వేరే రాష్ట్రాలలో బిసిలుగా, ఎస్సీలుగా,ఓసిలుగా ఉన్న ఈరాష్ట్ర ఎస్టీలుగా ఆమోదించక గుర్తించబడ్డ వలసవాదులు లక్షలాది మంది చుట్టుపక్క రాష్ట్రాల నుండి వచ్చి అట్టడుగున అణగారిన వర్గంగా ఉన్న ఆదివాసీల విద్యా,ఉద్యోగ, సంక్షేమ ఉపాధి,రాజకీయ రంగాల రిజర్వేషన్లను దోచుకుంటున్నారని,దీనిని దృష్టిలో పెట్టుకొని ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో షెడ్యూల్డ్ కులాల్లోని 59 కులాలను ఉపకులాలతో ఆ కులాలలో అసమానతలు ఉన్నట్లుగా సుప్రీంకోర్టు తెలిపిందని అన్నారు. అదేవిధంగా షెడ్యూల్డ్ తెగలలో ఒకటి రెండు తెగలు మాత్రమే అన్ని రంగాలలో ముందున్నాయని మిగతా 31తెగలకు అన్ని రంగాలలో నష్టం జరుగుతుందని తెలిపారు. నేటికీ ఆదివాసీ లలో 10వ తరగతి కూడా చదవని తెగలు ఉన్నాయని అంటే భారతదేశానికే అవమానకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దానికనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి షెడ్యూల్డ్ తెగలలో కూడా వెంటనే కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ తెగలను ఏబిసిడిలుగా వర్గీకరించి వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ 5వ షెడ్యూల్ ను అనుసరించి ఆదిమ మూల వాసులు ఆదివాసీ తెగలకు పూర్తిగా న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఉందని, ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ కమీషన్ నియమించి ఆదివాసీ తెగలకు సంపూర్ణ న్యాయం చేకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్య మాదిగ, ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పోరాట సమితి నాయకపోడ్ దెబ్బ వ్యవస్థాపక పొలిట్ బ్యూరో సభ్యుడు బొల్లెం సారయ్య నాయకపోడ్,మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కాడపాక శ్యాం మాదిగ,నాయకపోడ్ దెబ్బ సీనియర్ నాయకులు మేకల మల్లయ్య,నాయక పోడ్ దెబ్బ మహిళ విభాగం కన్వీనర్ పోలెం కౌసల్య, నాయకపోడ్ దెబ్బ యువ సేన కన్వీనర్ గుర్రం రాము, పోలేం శ్రీను,మేకల విజయ్ మాకుల సాయి,ఖమ్మం సంపత్,ములుగు జిల్లా అధ్యక్షుడు వట్టం జనార్ధన్ ఆదివాసీ,అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి కోర్ కమిటీ సభ్యులు నక్క బుచ్చన్న,దొమ్మరి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి ఒకరి మృతి




**చిట్యాల,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** మండలంలోని కైలాపూర్ గ్రామంలో కారోబార్ గా విధులు నిర్వహిస్తున్న జిల్లాల కుమార్ ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి మృతి చెందాడు. మృతుడి భార్య జిల్లెల్ల కృప తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజు విధులలో భాగంగా మండల కేంద్రాల్లోని కార్యాలయాలకు వెళ్లి తిరిగి అదే రోజు రాత్రి 10:45 నిమిషాలకు తన మోటార్ సైకిల్ పై నవ పేట గ్రామానికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యలోని సివిల్ సప్లై గోదాం సమీపంలోని తాడి చెట్టుకు గుద్దుకొని తలకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే చనిపోయినట్లు పేర్కొంది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య కృప ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి శ్రావణ్ కుమార్ తెలిపారు.

## ఆస్తిపన్ను చెల్లింపుపై ఐదు శాతం రాయితీ

**-మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్**



**తొర్రూరు,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** ఆస్తి పన్ను ముందస్తుగా చెల్లించే వారికి ఐదు శాతం రాయితీ ప్రకటించినట్లు మున్సిపల్ కమిషనర్ పి శాంతి కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ఏప్రిల్ 31 వ తారీకు వరకు తెలంగాణ ప్రభుత్వం ఆస్తి పన్నుపై 5% పర్సెంట్ రేబిట్ ఉందని కావున తొర్రూరు పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. ఆస్తిపన్ను వసూళ్లతో ఆదాయం పెరిగితే అభివృద్ధి పనులకు నిధుల కొరత ఉండదన్నారు. కావున పట్టణ ప్రజలందరూ ఈ ఫైవ్ పర్సెంట్ రిబీట్ నూ సద్వినియోగం చేసుకోగలరని అన్నారు ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టస్వామి, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**తొర్రూరు, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** బాలవికాస అనుబంధ సంస్థ అయిన జనవికాస ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివెంద్రం ధాత,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ వేసవికాలంలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చాలివేంద్రాలు పెట్టించడం జరిగిందని అన్నారు. బాలవికాస సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రటరీ దేవేందర్,బాలవికాస మెయిన్ కోఆర్డినేటర్ ఎం. రమ,కారొబార్ బుచ్చిలింగం, వల్లపు రాఘవులు, సుధాకర్, రమేష్,రాము, బాలవికాశ మహిళలు, రేష్మ, సరిత, రమ్య, యమున, అర్చన, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

**మహాముత్తారం,ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో బుధవారం శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరిగింది. మహాముత్తారం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ బాలయ్య దంపతుల కుమారుడు తాటి రాణి వెంకటేశ్వర్లు దంపతులు గుడి ఆవరణలో రూపాయలు 1,20,000 లతో విగ్రహం సమకూర్చి బుధవారం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈసందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని బహుజనుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్దామని గౌడ సంఘం సభ్యులు ఈ సందర్భంగా అన్నారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం లింగయ్య, సభ్యులు తాటి లచ్చయ్య గౌడ్ మారగొని బాపుగౌడ్, ముక్కెర రాజయ్య గౌడ్, తాటి బాపు గౌడ్, మార్కరాముగౌడ్, ముక్కెర రాజమల్లు గౌడ్, శ్రీపతి సురేష్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, బుర్ర వెంకటేష్ గౌడ్, శ్రీరామ్ రమేష్ గౌడ్,ముక్కెర చంద్రయ్య గౌడ్,వేముల మధు గౌడ్, మార్కా లింగయ్య గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, గట్టు మల్లయ్య గౌడ్,కాసగోని



శంకర్ గౌడ్ ముత్యాల సడువలి గౌడ్,పాలకుర్తి తిరుపతి గౌడ్ వేముల సమ్మయ్య గౌడ్ రాజేష్ గౌడ్, వేముల వెంకటేష్గౌడ్ సుధాకర్ గౌడ్, ముక్కెర లచ్చన్నగౌడ్ మార్క శ్రీను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్రను తిప్పికొట్టాలి

**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రు నాయక్**

**మరిపెడ,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తోందని దానిని మనమందరం కలిసి కట్టుగా తిప్పికొట్టాలని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. జై బాపు,జై బీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలోభాగంగా బుధవారం మండలంలోని వీరారం,ఉల్లెపల్లి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాబాసాహెబ్అంబేద్కర్,మహాత్మాగాంధీ భారత రాజ్యాంగాన్ని అపహేళన చేస్తుందని విమర్శించారు. రాజ్యాంగంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకొని కేంద్రం చేస్తున్న కుట్రలను తిప్పకొట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం రాజ్యాంగాన్ని ప్రతీ ఒక్కరు పరిరక్షించాలంటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులువంటికొమ్ము. యువనాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,మాజీ సర్పంచ్ రాంలాల్,గుగులోతు రవినాయక్,బుర్ర నవీన్,జర్పుల విజయ్,రాంచంద్రు, కొప్పుల గోపి,సోమేశ్వర్ రావు, సిరినాయక్,నరేష్,వీరభద్రం సోమలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించిన నన్నపునేని



**వరంగల్ తూర్పు,ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, రాబోయే రజతోత్సవ మహాసభలను పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 26వ డివిజన్‌లో ఒక విశిష్టమైన సన్నాహక సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశం 26 వ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేంద్ర చారి ఆధ్వర్యంలో నిర్వహించబడగా,వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపనేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గత 25 ఏళ్లుగా తెలంగాణ ప్రజల ఆశయాలకు అంకితమై పనిచేస్తోందని, పార్టీ సాధించిన విజయాలు ప్రతి కార్యకర్త గర్వపడేలా ఉన్నాయని అన్నారు. రాబోయే రజతోత్సవ మహాసభలు ప్రతిఒక్క కార్యకర్తకు పండుగలా మారాలని, ఎల్కతుర్తిలో జరిగే ఈ సభను అద్భుతంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని, సభకు హాజరయ్యే ప్రతి కార్యకర్త కోసం మజ్జిగ ప్యాకెట్లు, తాగునీరు, భోజన సదుపాయాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి సభలో పాల్గొని పార్టీ ఐక్యతను చాటాలని కోరారు. అనంతరం చలో వరంగల్ వాల్ పోస్టర్ ను కార్యకర్తలు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు ,మహిళా నాయకురాలు, యువజన నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. 26వ డివిజన్ నుండి పెద్ద ఎత్తున గులాబీ కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. " భవిష్యత్ బీఆర్ఎస్‌దే గులాబీ శ్రేణులు భరోసాగా ఉండాలి " అనే నినాదంతో, రాబోయే సభకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలు సంకల్పబద్ధంగా నిర్ణయించారు.

## రాంజీగోండు 165వ వర్ధంతి

**-ఘనంగా నిర్వహించిన టిబిఏఎస్ సంఘం నాయకులు**

**వెంకటాపురం,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం(టీబీఏఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో రాంజీగోండ్ 165వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీఏఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు పాల్గొని ఆదివాసి ఉద్యమ నాయకుడు రాంజీగోండు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వతంత్ర పోరాటంలో ఆదివాసీల కోసంఉద్యమించిన ఆదివాసి తొలి తరం పోరాట నాయకుడు రాంజీగోండు అని కొనియాడారు. ఆయన1836 సంవత్సరం నుండి 1860 సంవత్సరం వరకు ఆదివాసీల ఆత్మగౌరవం ,ఆదివాసీల భూభాగం,ఆదివాసీలపై జరుగుతున్న అరాచకాలపై బ్రిటీష్ ప్రభుత్వంపై గెరిల్లా పోరాటాన్ని ఆదివాసీల సైన్యంతో కలసి రాంజీ గొండు తీవ్రమైన పోరాటం చేసి ఏప్రిల్ 9న1860 ఆయన వెయ్యి ఊడల మర్రి చెట్టు ఉరితాడును ముద్దాడి మహావీరుడని అన్నారు. నేటి యువత ఆదివాసి తొలితరం ఉద్యమ నాయకులను పోరాటస్ఫూర్తిగా తీసుకొని పాలక ప్రభుత్వాలపై ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఆదివాసీల హక్కులు,చట్టాలు పరిరక్షణకై ఉద్యమించాల్సినటువంటి అవసరం ఉందని అన్నారు. వెంకటాపురం మండల టిబిఏఎస్ మండల అధ్యక్షులు తాటి లక్ష్మణ్ రావు,ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్,ఉండం రామచంద్ర ప్రసాద్,పొడెం రాజేష్,పూనెం పవన్ కుమార్,కంతి విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# వడగండ్ల వర్షంతో తడిసి మొక్కజొన్న, మిర్చి పంటలను, ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**రాష్ట్రప్రభుత్వం దెబ్బతిన్నపంటల రైతులను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలి సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్నురమేష్**



**చెన్నారావుపేట:ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్న పంటలను సందర్శించ డం జరిగింది అనంతరం సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ మాట్లాడు తూ రాత్రి కురిసిన వడగళ్ల వర్షంతో మొక్కజొన్న, మిర్చి ,వరి, పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని రైతు లను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని వారికి తగిన నష్టపరిహారం చెల్లిం చాలని అన్నారు తడిచిన మొక్కజొన్న లను ప్రభుత్వమే కొనుగోలు చేయా లని డిమాండ్ చేశారు ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి పండిం చిన పంట చేతి కచేలోపే వడగండ్ల వర్షంతో మొక్కజొన్న పంట తడిసి ముద్దయిం దని అన్నారు మొక్కజొన్న పంటలకి 3000 ప్రకటించాలని మిర్చి రైతుల కు 30 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని అన్నారు వీటిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారికి పరదాలు , కోల్డ్ స్టోరేజీలు పంటలను ఆరబెట్టుకోవడానికి సరైన కల్లాలు లేక రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు , దెబ్బతిన్న పంటలపై మండల అధికారులు పర్యవేక్షణ కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, రాజు , స్వరూప, లక్ష్మి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నాగభూషణం సార్ ఆశయాలు కొనసాగిస్తాం

**-టీపిటీఎఫ్ నాయకులు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల పరమపదించిన టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత పెద్దోజు నాగభూషణం సంతాప సభ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నేపోయిన తిరుపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాగభూషణం సార్ ఏపీటీఎఫ్ సంఘాన్ని తెలంగాణ ప్రాంతానికి విస్తరింప చేసి, నేడు సంఘం తెలంగాణ ప్రాంతంలో ఇంత బలంగా ఉందంటే ఆయనే కారణమని అన్నారు. ఉపాధ్యాయుడిగా పాఠశాలల్లో బోధన మాత్రమే కాకుండా సామాజిక స్పృహతో, సమాజాన్ని చైతన్యవంతం చేయుటకు పనిచేశారని, సమాజ ఉద్ధరణకు వివిధ ప్రజా సంఘాలతో కలిసి పని చేస్తూ అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు చేయుటలో ముందున్నారని తెలిపారు. వారి జీవితం మొత్తం సమాజ ఉద్ధరనకే పనిచేశారని, నిత్యం జ్ఞానవంతమైన సమాజాన్ని తయారు చేయడానికి తపనపడ్డారని, సమాజానికి ఉపయోగపడే విద్యార్థులను తయారు చేశారని కొనియాడారు. వారి ఆశయాల సాధన కోసం టీపిటిఎఫ్ సంఘం పనిచేస్తుందని టీపిటిఎఫ్ నాయకులు అన్నారు. ఏపీటీఎఫ్ మరియు టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు బి కొండల్ రెడ్డి, టి హనుమాన్లు, మైస శ్రీనివాసులు, బెల్లంకొండ రమేష్, టీ పురుషోత్తం, కటిక మల్లయ్య, రామ బ్రహ్మాచారి, కృష్ణయ్య, ప్రొ. వినయ్ బాబు, శంకర్, ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు ప్రకాశరావు, పూర్వ సంపాదకులు బయలు స్వామీ, పి డి ఎస్ యు పూర్వ విద్యార్థులు కేసదానందం, బండి కోటీశ్వర్, ఎన్ అ-ప్పారావు, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, అరుణోదయ నాయకులు ఎన్ చంద్రమౌళి, నాయకులు దయాకర్, భూతం సారంగపాణి, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదుల వీరస్వామి, కార్యదర్శి బెల్లంకొండ పూర్ణచందర్ నాయకులు పి. మనోజ్, కే. ఉమేష్, వెంకటేశ్వర్లు, ఎండి. జహీరుద్దీన్, నారాయణ రెడ్డి రాజేష్, హరిప్రసాద్,జి. వెంకటేశ్వర్లు, కే. బుచ్చచారి, బి జగన్మోహన్, జి దినేష్, బి రవీందర్, ఎం వెంకటేశ్వర్లు, డి రమేష్ పాల్గొన్నారు.

## ముఖ్యకార్యకర్తల సమావేశం



**చిట్యాల,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావే శాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థాని క ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని అన్నారు. కేంద్ర ప్రభు త్వ పథకాలను అన్ని గ్రామాలలో విస్తరింప చేయడం కోసం బిజెపి కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు సీనియర్ నాయకులు గుండా సురేష్ చెన్నమనేని సంపత్ గజనుల రవీందర్ మహేష్ శ్రీహరి సదానందం శ్రీకాంత్ ఐలయ్య తిరుపతి రాజేందర్ సదయ్య చందు వీరస్వామి సారంగపాణి రాజు పాల్గొన్నారు. 13

# వరంగల్ జిల్లా ఐజేయు ఎన్నికల ప్రశాంతం

**నెక్కొండ,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా తెలంగాణ స్టేట్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు ఎన్నికలు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు కె వీరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె.రామనారాయణ ల సమక్షంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం చెందిన కోదాటి గోపాలకృష్ణ (ప్రజా పక్షం వరంగల్ సాఫ్ట్ ర్) ఏకగ్రీవంగా కొశాధికారిగా ఎన్నికగా ఎన్నికయ్యారు, అలాగే నెక్కొండ మండలం నుండి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా దేసు లక్ష్మణ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు , కాగ జిల్లా అధ్యక్షుడిగా శ్రీరామ్ రామచంద్రయ్య ఏకగ్రీవంగ కాబడ్డారు .ఒకే ఒక ప్రధాన కార్యదర్శికి గాను ఎన్నికల పర్యవేక్షకులు రాష్ట్ర స్థాయి నాయకులు ఎన్నికలు నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మట్ట దుర్గాప్రసాద్, ఎలగందుల అజయ్ ఇరువురు పోటి పడగా ఎన్నికల అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 269 మంది పత్రికా విలేకరులు ఓటు హక్కును కలిగి ఉండగా వినియోగించుకున్నారు. కాగా ఎన్నికల్లో 118 ఓట్ల మెజారిటీతో మట్ట దుర్గాప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికయ్యారు.



# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**-రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**-రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**-సన్నరకం వరి ధాన్యానికి 500 రూపాయల బోనస్ కల్పిస్తున్న ప్రభుత్వం**

**-కొనుగోలు కేంద్రాలకు రైతులు సీమశాతం తక్కువగా ఉన్న ధాన్యాన్ని తీసుకురావాలి**



**రాయపర్తి ,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో పీ. ఏ. సీ. ఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దు అన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి క్వింటాలు కు 500 రూపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందిలో ఉన్న పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 6 గ్యారంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 లోపు యూనిట్ల కరెంటు బిల్లు ఉచితం పథకం అమలు జరుగుతుందన్నారు.రేషన్ షాపుల్లో తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న రకం బియ్యం పంపిణీ చేయడం. రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడం, రైతు భరోసా అమలు చేయడం ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నము అన్నారు. రాజీవ్ యువజన వికాసం లో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అర్హులు అయిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారికి అందజేస్తామన్నారు.

## దేవరుప్పులలో ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో ఎన్ఎస్యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, నియోజకవర్గ అధ్యక్షులు దేశగాని హరి గోపాల్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. దేశ రాజకీయాలలో ఎన్ఎస్యుఐ కీలకం అన్నారు. ఎన్ఎస్యుఐ లో పని చేసిన యువకులు ప్రస్తుతం దేశ రాజకీయాలలో రాణిస్తున్నారు అని తెలిపారు. గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు రతన్, మండల మైనార్టీ, బీసీ, ఎస్సి సెల్ అధ్యక్షులు మహ్మద్ రసూల్, కాడబోయిన గణేష్, ఇనుముల నాగరాజు, మండల నాయకులు ఓడపల్లి రవి, రెడ్డిరాజుల రమేష్, దౌపటి నరసింహ, బానోత్ భాస్కర్, యాకన్న, ఉప్పునూతల సురేష్, ఇటుకల మహేష్, జిలకర కిషన్, చింత ఉపేందర్, చింత మధు, చింత కృష్ణ, చింత ఉమేష్, ఉప్పుల సిద్దు, జోగు అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ




**చిట్యాల,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**
మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి పరామర్శించారు. నైన్ పాక గ్రామానికి చెందిన నల్లబెల్లి మల్లమ్మ, జూకల్ గ్రామానికి చెందిన అన్నం కొమురయ్య, తాడిశెట్టి లక్ష్మి, నవాబ్ పేట గ్రామానికి చెందిన జిల్లెల కుమార్ మృతుల దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట తొట్ల రాజయ్య కంకణాల శంకర్ పొలదుగుల రఘుపతి భిక్కనూరు విజయ్ సూర నరేందర్ దొంతి రాంరెడ్డి వేగురి స్వామి రెడ్డి అల్లం కొండ కుమార్ నాగరాజు అందగుల రాజు మధుకర్ రాము మధు సదానందం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## 34వ డివిజన్ శివనగర్ లో క్రియాశీల సభ్యుల సమావేశం

**వరంగల్ తూర్పు ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**



బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34వ డివిజన్ లోని బిజెపి మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన పార్టీ బలోపేతంపై సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ క్రియాశీల సభ్యులను ఉద్దేశించి భారతీయ జనతాపార్టీ ఈ 65 సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందింది వివరించారు. స్థానికంగా బిజెపి బలోపేతం చేయడానికి పలు సూచనలు చేశారు. స్థానిక సమస్యలపై ప్రజలతో మమేకమవుతూ అధికార కాంగ్రెస్ పార్టీపై పోరాటం చేయాలని సూచించారు. శివనగర్ లోని తాగునీటి సమస్య, పలు అభివృద్ధిలపై, డివిజన్ సమస్యలపై పోరా టం చేయాలని సూచించారు. ఎన్నికలపరంగా, సంస్థాగత ంగా బిజెపి అభివృద్ధి, భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన పరివర్తన, నరేంద్ర మోదీ ప్రధానమంత్రి నేతృత్వంలో గత 10 సంవత్సరాలలో వికసిత్ భారత్ దిశగా ప్రయాణం అనే అంశాలపై సుదీర్ఘంగా ఉపన్యాసించినారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు సుంచు కేషవ్, సిద్ధోజ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవిల్లి సునీల్ మరియు క్రియాశీలక సభ్యులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, వివిధ మోర్చా అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ప్రోగ్రాం




**గణపురం ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**
గణపురం మండలం కేంద్రంలో తెలంగాణ మోడల్ స్కూల్లో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ ప్రోగ్రాం లో భాగంగా దేశభక్తి నీ పెంపొందించడానికి విద్యార్థుల్లో ఐక్యత పెంచడానికి హర్యానా రాష్ట్ర వంటలు, సంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రిన్సిపాల్ శ్రీ పూర్ణచందర్ రావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## రైతులు పండించిన ప్రతీ గింజనూ కొంటాం

- సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం.
- రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.
- రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి..
- దళారులను నమ్మి మోసపోవద్దు...
- రైతులందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది..

"ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి"



**కొడకండ్ల రూరల్ ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):**
రైతులు ధాన్యంను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రానికి తీసుకురావా లని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్వినీ రెడ్డి సూచించారు. బుధవారం మండలం లోని, రామేశ్వరం , రామవరం, కొడకండ్ల , పాకాల గ్రామం లలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...సన్నరకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతులు కొనుగోలు కేంద్రా నికి నాణ్యమైన ధాన్యం తీసుకురావా లని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని రైతులకు అవసరమైన, బస్తాలు, తాగునీటి సౌకర్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని అధికారులకు సూచించా రు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారికీ సన్న బియ్యం ఉచితంగా అందిస్తు న్నారు. గత ప్రభుత్వం మాటలకే పరిమితం అయ్యిందనీ చెప్పడమే కాదు చేసి చూపించే ప్రభుత్వం కాంగ్రెస్ చేతల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కోడకండ్ల మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్, పాలకుర్తి నియోజకవర్గ యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్
- రూ.1.77 కోట్లు వడ్డీలేని రుణాల చెక్కులు పంపిణీ

**మరిపెడ,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**
మహిళలను కోటీశ్వరులను చేయడం మే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, అందుకు వారి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రాంచంద్రు నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మండలం కేంద్రంలోని ఆడిటోరియంలో వడ్డీలేని రుణాల చెక్కులను రూ. 1.77 కోట్లు మహిళా సమాఖ్య సంఘాలకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మరిపెడ మహిళ సమాఖ్య మండల అధ్యక్షురాలు అజ్మీర వసంత శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సామావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే వడ్డీలేనిరుణాలు అందజేస్తు న్నామన్నారు. వంద శాతం వడ్డీ రాయితీ రుణాల పథకాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన వడ్డీని మహిళలకు చెల్లించడంతో విఫలమైందని



విమర్శించారు. డోర్నకల్ నియోజక వర్గంలో రూ. 8 కోట్లు వడ్డీలేని రుణాలు అందించగా, అందులో మరిపెడ మండలానికి రూ. 1.33కోట్లు, చిన్నగూడూరు మండలానికి రూ. 0.44 లక్షలను వడ్డీలేని రుణం కింద స్వయం సహాయకసం ఘాలకు అందించామన్నారు. మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేందుకే బ్యాంకు లింకేజీ, వడ్డీలేని రుణాలు, సోలార్ ప్లాంట్లు కింద మరిపెడకు రూ. 40 కోట్లు, చిన్నగూడూరుకు రూ. 13 కోట్లు మహిళ పొదుపు సంఘాల సభ్యులకు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా పెట్రోల్ బంకులను కూడా వారికి అందించి వారిని కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్రెడ్డి, యువనేత నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరరెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, కేసముద్రమార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, గుగులోతు రవినాయక్, మాజీ సర్పంచ్ పానుగోలు రాంలాల్, గంధసిరి అంబరీష, షేక్ అఫ్జల్, మెంచు అశోక్, గంగయ్య, డీపీఎం గడ్డం శ్రీనివాస్, ఎంపీఎం బానోతు రాములు, సీసీలురుక్మిణి, మంగమ్మ, చందులాల్ , శ్రీను, నాగిరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షులు వసంత, మంజుల, కృష్ణవేణి, వీఓఏల అధ్యక్షుడు రాంపెల్లి వెంకన్న, వెంకటయ్య, ఉపేందర్, కర్ణ, పద్మ, గీత, ఉమ, సువర్ణ, రాణి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు అత్యధికంగా కార్యకర్తలు తరలి రావాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**ఐనవోలు ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి):**
ఐనవోలు మండల స్థాయి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఇన్చార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఏప్రిల్ 27 రోజున జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు మండలం నుండి 3000 మందిని తరలించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినారు. కేటీ రామారావు ఫోన్లో మాట్లాడుతూ... వరంగల్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ ఐనవోలు మండల కమిటీ నిర్మాణం ఏర్పాటు చేయడం జరిగింది. మండల కన్వీనర్ గా కొండపర్తి గ్రామానికి చెందిన తంపుల మోహన్ ని మండల కార్యనిర్వాన అధ్యక్షునిగా పెరుమళ్ళగూడెం గ్రామానికి చెందిన తక్కలపల్లి చంద్రరావు ని దయాకర్ రావు ఏకగ్రీవంగా ప్రకటించారు. మండలంలో ఉన్న గ్రామాలకు ఇన్చార్జిలను నియమించడం జరిగింది అయినవోలు-కావేటి స్వామి, పంతిని -ఉస్మానాలి, కక్కిరాల పెల్లి- పల్లకొండ సురేష్, పున్నేలు- గడ్డం రఘువంశి, ఒంటిమామిడిపల్లి- తీగల లక్ష్మణ్ గౌడ్, లింగమవారిగూడెం-ఉడుతగూడెం-కట్కూరి రాజు, నందనంరెడ్డిపాలెం-బరిగెల సదానందం, పెరుమల గూడెం- పట్టాపురం ఎల్లా గౌడ్, రామ్ నగర్ - దుప్పెల్లి కొమురయ్య, కొండపర్తి -ఎండి గుంశావలి, ములకలగూడెం- కర్పూరి రాజు, నరసింహుల- గూడెం శ్రీరామ సతీష్, వనమాల కనపర్తి- భూపాల్ రెడ్డి, వీరిని గ్రామ ఇన్చార్జ్గా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. మండల ఇన్చార్జులు ఇండ్ల నాగేశ్వరరావు, గుజ్జ గోపాలరావు, గ్రామాల అధ్యక్షులు బూతు కన్వీనర్లు మండల స్థాయి నాయకులు జిల్లాస్థాయి నాయకులు పాల్గొన్నారు...



## ఘనంగా ఆర్ డి టి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు



**గణపురం,ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):**
గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో బుధవారం ఆర్ డి టి వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ పెర్రర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంపల్లి లోని నాయకపోడు ఎస్టీ కాలనీలో కాలనీవాసులు ఆర్ డి టి ప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఆర్ డి టి ఆధ్వర్యంలో నిరుపేదలకు అందుతున్న సహాయ సహకారాలను ఈ గుర్తు చేసుకున్నారు. అనాథ పిల్లల కోసం కొంత మొత్తాన్ని ఆర్ డి టి ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సి డి సి నాయకులు పెద్ది ప్రశాంత్ మంగ గోపాల్ మంగరాజు పూజారి సాంబయ్య మేకల సాంబయ్య గుండం సుజాత పూజారి రమ్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్**

**గణపురం ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):** బహుజన రాజ్యాధికార సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ అన్నారు. బుధవారం గణపురం కేంద్రంలో బహుజన్ సమాజ్‌లి పార్టీలో చేరికల కార్యక్రమానికి పొన్నం బిక్షపతి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగాలి జిల్లాలిఇన్చార్జి వేల్పుగొండ మహేందర్‌లి హాజరయ్యారు. చేరికలను ఉద్దేశించి పొన్నం బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఏకం కావాలని బహుజన రాజ్యాధికారానికి అడుగులు వేయాలని అగ్రవర్ణాల పార్టీలు చేస్తున్న రాజకీయ కుట్రలను తిప్పి కొట్టాలని సమాజంలో గౌరవం సమానత్వం పొందాలంటే రాజ్యాధికారమే మార్గమని అన్నారు అదే విధంగా భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జిగా మురారి సదానందం భూపాలపల్లి నియోజకవర్గ కోశాధికారిగా జీడి సునీల్ గణపురం మండల అధ్యక్షునిగా ఈర్ల చిన్న మండల ప్రధాన కార్యదర్శిగా జీడి రాజేందర్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడంతో అమీనాబాద్ గ్రామంలో పండుగ వాతావరణం.**

**చెన్నారావుపేట:ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పదేళ్ల దుర్మార్గ పాలన లో గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదని గత ప్రభుత్వంపై మండిపడ్డ గ్రామ ప్రజలుఇచ్చిన మాట మేరకు ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి కి,స్థానిక ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,భూమి ఉన్న రైతులకు రైతు భరోసా,భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా సంవత్సరానికి 12000/- రూపాయలు అందిస్తున్నామని అన్నారు.గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో ఏ ఒక్క గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు.గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని



మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి విరాళం అందించిన ఏరుకొండ రవిందర్ గౌడ్



**ఆత్మకూరు, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహానికి మాజీ పిఏసిఎస్ చైర్మన్, ఏరుకొండ రవీందర్ గౌడ్ పదివేల రూపాయల ఆర్థిక సహాయం అంబేద్కర్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. అంబేద్కర్ విగ్రహం మండల కేంద్రంలో ప్రతిష్టాపించడం చాలా మంచి నిర్ణయమని, వారికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సభ్యులు బరుపట్ల కిరీటి,నత్తి చందర్, మంద రవి, సంగే మహేందర్, నత్తి కరుణాకర్, జన్నారపు కరుణాకర్,నాగలి రాజు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా ఐజేయు కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా ఐజెయు వరంగల్ జిల్లా కమిటీ ఎన్నికలు వరంగల్ జిల్లా జర్నలిస్ట్ పరపతి సంఘం కార్యాలయంలో బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వర్ధన్నపేట నియోజకవర్గంకు చెందిన శ్రీరామ్ రామ్ చందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా, జన్ను స్వామి, కుర్న వెంకటేశ్వర్లు (వెంకన్న), మహాదేవుని జగదీశ్, ప్రధాన కార్యదర్శిగా మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారిగా కొదాటి గోపాలకృష్ణ, జాయింట్ సెక్రటరీగా బొమ్మగాని సతీష్, చింతనూరి రాజు తో పాటు పదమూడు మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీ ఎన్నికలో ఒక్కరికీ ఇద్దరు బరిలో నిలబడగా ఓటింగ్ కు వెళ్లడంతో హెూరా హెూరిఎన్నికలు జరిగాయి. 269సభ్యులకు 153 ఓట్లు పోలవ్వగా ఆరు రౌండ్లు కౌంటింగ్ పూర్తి అయ్యేసరికి మట్ట దుర్గ ప్రసాద్ 118 ఓట్లతో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాం నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి మధు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య, ఎన్నికల అదికారులు రంగనాథ్, నితీష్, పూర్ణ, వి సుధాకర్, సీనియర్ నాయకులు గడ్డం కేశవ మూర్తి, పిన్నా శివకుమార్ తో పాటు హన్మకొండ జిల్లా కార్యవర్గం వరంగల్ ఐ జె యు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో పలు రకాల కంపెనీలతో మాట్లాడి ఈ నెల 11న నగరంలో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఇట్టి జాబ్ మేళాను వరంగల్ నగరంలో గల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండి అజీమ్ కోరారు. అలాగే వికలాంగులు సైతం ఇట్టి జాబ్ మేళాలో అర్హత గల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ తగిన అవకాశాలు కల్పించాలని జాబ్ మేళాలో పాల్గొనే కంపెనీ యాజమాన్యాలకు ఎండి అజీమ్ విజ్ఞప్తి చేశారు.

# శేషవాహనంపై దర్శనమిచ్చిన శ్రీరామచంద్రుడు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 9 (ప్రజాజ్యోతి):**



నగరంలోని రంగశాయిపేట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా నాలుగవ రోజు బుధవారం రాత్రి శేష వాహనంపై శ్రీరామచంద్రుడు భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు అడుగడుగునా మంగళ హారతులు, కట్న కానుకలు సమర్పించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో బలిహరణ, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ స్థల దాత వద్దిరాజు శ్యాం సుందర్ రావు కుటుంబసభ్యులు, ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ పులిగిళ్ళ వెంకటరామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధరాచార్యులు, ఆలయ ఈఓ యన్ వెంకట్రావు, స్థానిక 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పిఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ పద్మ,మహిళా నాయకురాలు మంతిని సునీత, ఉత్సవ కమిటి సభ్యులు, సేవకులు మరియు శ్రీరామ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం..

**- సూపర్ వైజర్ ఉమాదేవి**



**ఆత్మకూరు, ఏప్రిల్ 09 (ప్రజాజ్యోతి):** చిరుధాన్యాలతో సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటుందని ఐసీడీస్ ఆత్మకూరు సెక్టార్ సూపర్ వైజర్ ఉమాదేవి అన్నారు. పోషణ్ పక్వాడ్ లో భాగంగా బుధవారం ఆత్మకూరు అంగన్ వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణీలకు, మహిళలకు, చిరుధాన్యాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. చిరుధాన్యాల ఉపయోగాలను వివరించారు ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ అంగన్వాడీల్లో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు మెరుగైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను భోజనంలో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు దేవమ్మ, కరుణ, పుష్పనీలా సులోచన, పద్మ, వాణి, శ్రీవిద్య, ఆశ కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకోట్టిన కారు..వ్యక్తి మృతి

**-కేసు నమోదు చేసిన ఎస్ఐ తిరుపతి**



**బయ్యారం, , ఏప్రిల్ 9. ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామలపాడు గ్రామ సమీపంలో బుధవారం సారపాక నుండి తన గ్రామం గూడూరు వెళు న్న సోక్కం నాగేశ్వరరావు (43) తన ద్విచక్ర వాహనంపై భార్య సునీత కొడుకు ప్రజ్వల్ ను తీసుకొని గూడూరు వెళుతుండగా నామలపాడు గ్రామ సమీపంలో మహబూబాబాద్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కారు అతివేగంతో నిర్లక్ష్యంతో వచ్చి నాగేశ్వరావు బైక్ నీ ఢీకొట్టడంతో తీవ్ర గాయలతో మహబూబాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడికి భార్య సునీత, కూమారుడు ప్రజ్వల్ ఇద్దరు కూడా తీవ్ర గాయలతో ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. మృతుడి మామ చిన్న రామయ్య ఫిర్యాదు మేరకు అతివేగంతో కారు నడిపి వ్యక్తి మరణానికి కారణమైన కార్ డ్రైవర్ కారేపల్లికి చెందిన గుగ్గిల రామయ్య పై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భాజపా ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 22 వరకు నిర్వహించాలి



**పాలకుర్తి ఏప్రిల్ 22 /ప్రజా జ్యోతి/**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఏప్రిల్ 22 వరకు కార్యక్రమా లలో భాగంగా డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి, స్వచ్ఛ భారత్, గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు నిర్వహించాలని బుధవారం మండల కేంద్రంలోని భాజపా మండల పార్టీ అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షుతన నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేక రామ్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 06 నుండి భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం 22 వరకు అంబెద్కర్ జయంతి, స్వచ్ఛ, భారత్, గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ౕ జిల్లా నాయకు లు దుంపల సంపత్, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, కొడిశాల యాదగిరి, బీజేవైఎం జిల్లా నాయకులు పూజారి మహేష్,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు లకావత్ రవి,బోనగిరి శ్రీనివాస్,బూత్ ఆధ్యక్షులు చిక్కుడుబి అశోక్,బెల్లి సతీష్,యాదగిరి, కొమురయ్య,బాధావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును సందర్శించిన జిల్లా వైద్యాధికారి

**శాయంపేట ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి :**



మండలంలోని గట్ల కనపర్తి గ్రామంలో ఉన్నటువంటి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరమును జిల్లా వైద్యాధికారి అప్పయ్య సందర్శించి అక్కడ జరుగుతున్నట ువంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నూతన భవన నిర్మాణాన్ని వయో వృద్ధులకు హైపర్టెన్షన్ ,డయాబెటిస్ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించి రోగులతో ముచ్చడించారు. అంగన్వాడి కేంద్రం లో జరుగుతున్నటువంటి పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొని సామ్,మామ్ చిల్డ్రన్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అదే విధంగా పెద్దకోడెపాక గ్రామంలో జరుగుతున్నటువంటి వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ, పల్లె దవాఖాన డాక్టర్లు, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, సిస్టర్లు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మధ్యదళారులకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దు**

**తేమ శాతం తక్కువ ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రలకు తీసుకురావాలి**

**సన్నరకం వరి ధాన్యానికి 500 బోనస్ కల్పిస్తున్న రాష్ట్రం**



**రాయపర్తి, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి) :**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని మాట ఇస్తే తప్పేది లేదన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నది అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం ఉన్న పథకాలను అమలు చేస్తూనే ఉన్నామన్నారు. రైతన్నలు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు ఇచ్చి మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుంది అన్నారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెల్లరేషన్ కార్డుదారులందరికీ ఉచిత సన్న బియ్యం పథకాన్ని అమలు చేస్తున్న మన్నారు. ధనవంతులకు దీటుగా పేద ప్రజలు కూడా సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నారు అన్నారు. యువకులకు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాల న్నారు. 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయా ణం, రెండు లక్షల వరకు రైతు ల రుణాల మాఫీ, భరోసా కార్యక్ర మాలను ఎన్నో అమలు చేస్తున్నామ న్నారు. పాలకుర్తి నియోజకవర్గానికి 3500 మంజూరైనాయని అర్హులైన వారికి వాటిని కేటాయిస్తామన్నారు. మహిళల అభివృద్ధి కోసం వడ్డీరేంద ుకు ఉండాలని అందిస్తున్నామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. అనంతరం మండలం బురాన్ పల్లి గ్రామంలో ఐ కెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య శారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, ఏ పీ ఎం కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, టిపిసిసి మాజి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మచ్చ నిలయ, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మండల ,గ్రామ శాఖ ల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జోరుగా సాగిన జై సంవిధాన్ పాదయాత్ర




**హసన్‌పర్తి, ఏప్రిల్-09(ప్రజాజ్యోతి):**

రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే కే ర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్ర లో భాగంగా ఈరోజు సూదనపల్లి నుంచి పాదయాత్ర చేసి నాగారం మీదుగా సీతానగరం లో పాదయాత్ర ముగించి న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా హాసన్ పర్తి మండల ఇన్చార్జి బంక సరళ మరియు హసన్ పర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ,అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గారి ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్,జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చిన నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యంగాన్నీ అవమానపరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామ్య పాలన సాగిస్తుంది, ప్రజల సమాన హక్కులు,సమ న్యాయం కల్పించాల్సిన పాలకులు రాజ్యాంగ%శీ% ఇచ్చిన స్వేచ్ఛను కాలరాస్తున్న తీరు తీవ్ర ఆక్షేపనీయంగా ఉంది, ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు తంగేళ్లపల్లి తిరుపతి, గ్రామ అధ్యక్షుడు ఆకారపు రాజు, ఇందిరమ్మ అధ్యక్షుడు ఆళ్ల దేవేందర్, యూత్ అధ్యక్షుడు కొడపాక నరేష్, సోషల్ మీడియా గట్టు వెంకటేష్,ఆకారపు దుర్గయ్య, రావుల సందీప్, కోడెపాక రమేష్, దిలీప్ లక్ష్మారెడ్డి,జోరుక పూల, స్వాతి, భవాని, రామంచ దయాకర్, బిగుళ్ల సురేష్, వీర సుధాకర్, పల్లె దయాకర్,శ్రీనివాస్ రెడ్డి,మంద రాజు,యుగంధర్, బుచ్చిరెడ్డి,మదన్ గౌడ్, అనిల్ మహేందర్,రమేష్, గొర్రె కిరణ్, సంతోష్, నరేష్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తుంది

**-కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**




**శాయంపేట ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి:**

కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఎత్తివేసే కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆరోపించారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని నేరేడుపల్లి అప్పయ్య పల్లి,ప్రగతి సింగారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని మార్చాలని అనడం బీ జే పీ పతనానికి నాంది అని అభివర్ణించారు. రాజ్యంగంతోనే బడుగు బలహీన వర్గాలకు అన్ని రంగాలలో న్యాయం జరుగుతుందని అన్నారు. కార్యక్రమ ఇంచార్జ్ ప్రణయ్ దీప్ కాంగ్రెస్ నాయకులు చల్లా చక్రపాణి పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి మారెపల్లి రవీందర్ రఘుపతి రెడ్డి ఆది రెడ్డి కృష్ణమూర్తి చిందం రవి నిమ్మల రమేష్ హైదర్ సమ్మిరెడ్డి భాస్కర్ రాజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

**హసన్‌పర్తి, ఏప్రిల్ –9 (ప్రజాజ్యోతి):**

హసన్ పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామంలో జన వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జల దానం ఏర్పాటు. దాత రేణు కుంట్ల దీపిక తన భర్త కీర్తిశేషులు రేణు కుంట్ల నవీన్ జ్ఞాపకార్ధంగ జలదాన కార్యక్రమం గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలవికాస మండల కోఆర్డినేటర్ అలువాల శోభ హాజరై, ప్రతి ఎండాకాలంలో గ్రామస్తులకు, ప్రయాణికులకు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గ్రామంలోని దాతల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుంది. మరి అదే విధంగా ఇంత మంచి కార్యక్రమానికి దాతగా ముందుకు వచ్చిన రేణు కుంట్ల దీపికను అభినందించారు. మానవసేవే మాధవసేవ కనుక ప్రతి ఒక్కరూ దాన గుణాన్ని కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కోఆర్డినేటర్స్ పుల్ల పద్మ, మహేశ్వరి,బాలవికాస మహిళలు రేణు కుంట్ల కోమల, ఐలమ్మ, నదునూరి మమత, సరోజన, ఆటో యూనియన్ సభ్యులు తాళ్ల పెల్లి రాజు, పరశురాములు, సాంబయ్య, బుర్ర బిక్షపతి, రేణు కుంట్ల రమేష్, మోహన్, బాలవికాసం మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు నగరంపల్లి లో సింగరేణి రెవిన్యూ ఆధ్వర్యంలో గ్రామసభ

**తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి**
**హాజరుకానున్న ఆర్డీవో సింగరేణి జిఎం**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09**

గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో సింగరేణి భూ సేకరణకు సంబంధించిన అంశంపై నగరంపల్లి లో సింగరేణి రెవిన్యూ, ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు సింగరేణి సంస్థ భూసేకరణ కొసం ప్రాథమిక ప్రకటన ప్రచురించిన 38.05 గుంటలు, 26.22 గంటల విస్తీర్ణం గల భూములపై గ్రామ పంచాయతీ కార్యాలయం, నగరంపల్లి లో గ్రామసభ నిర్వహించ డం జరుగుతుందని గతంలో ప్రచురించిన ప్రాథమిక ప్రకటనలు 38.05, 26.22 ఏకరరాల ప్రాథమిక ప్రకటన భూసేకరణ జాబితాలను గ్రామస్థులకు హాజరైన రైతులకు చదివి వినిపించడం జరుగుతుందని. గ్రామసభలో అభ్యంతరం ఉన్నట్లయితే వ్రాత పూర్వకంగా తెలుపాలని తాసిల్దార్ సూచించారు గ్రామ సభకు రెవిన్యూ డివిజనల్ అధికారి, భూపాలపల్లి సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్, హాజరుకానున్నట్లు సత్యనారాయణ స్వామి తెలిపారు.

## అకాల వర్షాల వలన పంట నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం అందించాలి

**-ఏఐకేఎంఎస్ డిమాండ్.**

**బయ్యారం, , ఏప్రిల్ 9. ప్రజా జ్యోతి**

గత మూడు రోజులుగా అకాల వర్షాలు. భారీ గాలి దుమ్ముల వలన జిల్లాలో అనేక చోట్ల వరి. మొక్కజొన్న మిర్చి. మామిడి తోటల రైతులు తీవ్రంగా నష్టపోయారు నష్టపోయిన పంటలను అఖిల భారత రైతు కూలీ సంఘం బయ్యారం మండల కార్యవర్గప్రతినిధిబృందం. బుధవారం బాలాజీ పేట గ్రామపంచాయతీలో నష్టపోయిన పంటలు వరి. మొక్కజొన్న. మామిడి. మిర్చి పంటలను పరిశీలించటం జరిగింది. పంటలు నష్టపోయిన రైతులతో వివరాలను తెలుసుకొని ఈ సందర్భంగాఅఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అతివృష్టి. అనావృష్టి చీడపీడనల వలన రైతాంగం పంటలను నష్టపోతున్నారు రబీ పంట ద్వారానైనా కొంత జీవనోపాధి కలుగుతుందని ఆశించిన రైతాంగానికి ఈ అకాల వర్షాలు. భారీ గాలి దుమ్ముల వలన వరి. మొక్కజొన్న. మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. మిర్చి తడవడం వలన ఇప్పటికే అంతంతమాత్రంగా ఉన్న మిర్చి రేటు తడిసిపోవడం వలన ఇంకా నష్టపోయే ప్రమాదం వాటిల్లింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా కూడా రైతాంగం పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. రైతులు అప్పులుతెచ్చి పెట్టుబడులు పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు చేతికందే సమయంలో వర్షాలు గాలి దుమ్ముల వలన పంటలు నష్టపోతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతే దేశానికి వెన్నుముకని రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి. పంటల బీమా పథకాన్ని కూడా నష్టపోయిన రైతాంగానికి వర్తింపచేసి అమలు చేయడం లేదు. పంటలకు కనీసనష్టపరిహారాన్ని కూడా ఇవ్వడం లేదు అరకొరగా పండిన పంటలకు కూడా కనీస మద్దతు ధర లేక రైతులు తీవ్రంగానష్టపోతు అప్పుల పాలై ఆత్మహత్యల పర్వం కొనసాగుతుంది. ఈ దిస్థితికి ప్రభుత్వాలు. పాలకులే కారణమని రైతాంగం సంవత్సరాల తరబడి సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం చేయాలని నష్టపోయిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా ద్వారా నష్టపరిహారం అందించాలని. రైతులకు రుణ విముక్తి చట్టం చేయాలని రైతాంగం పోరాడుతుంటే కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం రైతాంగ సమస్యల్ని ఏ ఒక్కటి కూడా పరిష్కరించ కుండ రైతాంగ ఉద్యమాల్ని అంచివేస్తూ లాటీలతో. తూటాలతో. నిర్బంధాలతో అణిచివేస్తున్నారని అన్నారు. రైతే దేశానికి వెన్నుముక రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పిన మాటలు బూటకమని తేలిపోయిందని అన్నారు. తక్షణమే నష్టమైన పంటలను సర్వే నిర్వహించి నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న .జిల్లా నాయకులు రామచంద్ర మురళి గుండెబోయిన లింగమల్లు. నరాల ఐలయ్య. వల్లాల బిక్షం నిమ్మర బోయిన మల్లేశం. ఎర్రమళ్ళ పెద్ద వెంకన్న ఈడబోయిన వీరభద్రం కట్ల ఎర్రయ్య. ఎలగందుల సీతయ్య కొత్త సీత తదితరులు పాల్గొన్నారు.







## (టీయుడబ్ల్యూజే)వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా పులి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నిక



**సంగెం,ఏప్రిల్09(ప్రజాజ్యోతి):**

తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్,ఇండియన్ జర్నలిస్టు యూనియన్ అనుబంధ వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా సంగెం మండల కేంద్రానికి చెందిన పులి రమేష్ ఎన్నికైనారు. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన జర్నలిస్టు ఎన్నికల్లో జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా పులి రమేష్ మాట్లాడుతూ..నా ఎన్నికకు సహకరించిన జర్నలిస్టు మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన రమేష్ ను జర్నలిస్టు మిత్రులు అభినందించారు

## టీ.పీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా తీగల రాజేష్



**సంగెం,ఏప్రిల్09(ప్రజాజ్యోతి):**

టీ. పీసీసీ లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా హైకోర్టు న్యాయవాది తీగల రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ లీగల్ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం తన కార్యాలయంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఉన్నత న్యాయస్థానంలో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తీగల రాజేష్ సేవలను గుర్తించి నియమించినట్లు ఆయన తెలిపారు. తన పై నమ్మకంలో బాధ్యతలు అప్పగించడం పై కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ,ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ మంత్రులు కొండా సురేఖ,సీతక్క,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## చలివేంద్రం ప్రారంభించిన 66వ డివిజన్ కార్పొరేటర్

**హసన్‌పర్తి, ఏప్రిల్–09(ప్రజాజ్యోతి):**



హసన్ పర్తి లో గల మహంకాళి దేవాలయ భూమిలో ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ చేసి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్. వీరితో మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి,అనుమండ్ల విద్యాసాగర్, పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్,బిజెపి హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, జన్ను కిషన్,దికొండ బిక్షపతి, చెన్నూరి శ్రీనివాస్,సతీష్, పోతరాజు ప్రభాకర్,ఊరి పెద్దలు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నను చంపిన తమ్ముడు



**వాజేడు, ఏప్రిల్ 09, ప్రజాజ్యోతి:**
అన్నను పదునైన ఆయుధంతో పొడిచి చంపిన సంఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలోని పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొత్త టేకులగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. వెంకటాపురం సీఐ బండారి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోగల కొత్త టేకులగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి సమయంలో వాసం బుల్లబ్బాయి(ఆకాష్)(25) మద్యం సేవించి ఇంట్లో వారితో గొడవపడి తన అన్న అయిన మృతుడు వాసం విజయబాబు(30) అనే అతనితో ఘర్షణపడి అతనిపై దాడిచేసి పదునైన ఆయుధంతో విజయబాబు నుదుటిపైన, ఎడమవైపున కన్నుపై భాగంలో, మీసం మీద మూడుచోట్ల పొడవగా విజయ బాబు తీవ్రమైన గాయలతో తీవ్ర రక్తస్రావమై అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, స్థానికులు 108 అంబులెన్స్ కి కాల్ చేయడంతో అంబులెన్స్ సిబ్బంది మృతుడిని పరీక్షించగా అతను అప్పటికే మరణించినాడని తెలపడంతో, మృతుని చిన్న తమ్ముడు అయిన వాసం రాజేంద్రప్రసాద్ బుధవారం పేరూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

## మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష

**-15 వేల రూపాయల జరిమానా**



**మహాముత్తారం,ఏప్రిల్ 9. ప్రజాజ్యోతి**
మండలంలోని నిమ్మగూడెం గ్రామానికి చెందిన గౌరవేణి అర్జున్ ( 27 )2020 సంవత్సరంలో మండలానికి చెందిన ఒక మైనర్ యువతని అత్యాచారం చేసినందుకు గాను అతనిపై అత్యాచారం మరియు ఫోక్సో చట్టం కింద అప్పటి ఎస్సై రాజు కేసు నమోదు చేశారు. అప్పుడు కాటారం డిఎస్పీగా ఉన్న ప్రస్తుత అడిషనల్ ఎస్పీ భూపాలపల్లి జిల్లా బి కిషన్ కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేసినారు. కేసు విచారణలో నిందితుడు గౌరవని అర్జున్ పై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా కోర్టు న్యాయమూర్తి నారాయణబాబు నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షమరియు 15,000 రూపాయలు జరిమాన విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈకేసులో జిల్లా కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విష్ణువర్ధన్ రావు వాదనలు వినిపించగా కోర్టు లైసనింగ్ ఆఫీసర్ %+%. వెంకన్న ఏఎస్ఐ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రమేష్ సాక్షులను కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే నిందితుడికి శిక్ష విధించడంలో సమర్ధవంతంగా పనిచేసిన అప్పటి దర్యాప్తు అధికారిని, కేసు ట్రయల్ లో భాగంగా సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టడానికి కృషి చేసిన ప్రస్తుత కాటారం డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి సీఐ నాగార్జున రావు, అదవి ఎస్ఐ మహేందర్ కుమార్, పిపి కోర్టు పిసిలను అభినందించారు. 31

# ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలిపాలి



**- మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్**

**పాలకుర్తి ఏప్రిల్ 22/ ప్రజా జ్యోతి /**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలుపాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం యూత్ కాంగ్రెస్ సమావేశం మండల కేంద్రంలో గూడూరు గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాదాస్ హరీష్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకమని, ప్రతి యూత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, నియోజక వర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు చేరవేసే వారదులుగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఉండాలని. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తున్న బురదజల్లే ప్రయత్నం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను తిప్పికొట్టాలని. ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను పేద ప్రజలకు అందేలా చేయడంలో యూత్ కాంగ్రెస్ ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి దేవేందర్ సీనియర్ నాయకులు కోదూరి మురళీధర్ రెడ్డి గుగ్గిళ్ళ ఆదినారాయణ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బెల్లి రాజు గుగ్గిళ్ళ కళ్యాణ్, మునిగే నరేష్, కాసోజు చారి, ప్రేమ్, అశోక్, ముత్యాల రాజు, తోడుసు అజయ్, చెరిపెల్లి రాహుల్, గుండె పరుశ రాములు, బెల్లి రవి, బెల్లి సాంబరాజు, మునిగే అనిల్, వల్లాల శ్రీను, చిక్కుడు శ్రీకాంత్, బెల్లి సంపత్, చిక్కుడు రాము, జిట్ట బోయిన రాకేష్, బెల్లి అఖిల్, గౌరీ శంకర్, సతీష్ సంపత్, సతీష్,, శ్రీనివాస్, తరుణ్,సాయి,శ్రీధర్, యువజన నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర...

**"జై బాపు జై భీమ్ జై సంవిధాన్" కార్యక్రమం..!**

**-కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుంది..**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్**




**డోర్నకల్,ఏప్రిల్09(ప్రజాజ్యోతి):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని బూరుగుపాడు, దుబ్బ తండ, కన్నెగుండ్ల గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్నికాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమసమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అన్నారు. ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు. బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ లను బిజెపి %ద%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయత్నం చేసిందన్నారు. రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కు లు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయా లను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డిఎస్ జగదీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దం సంపత్, రెడ్డబోయిన సురేష్, ఇస్లావత్ అనిల్, గండుబాబు, తేజావత్ వెంకన్న, కాశీరాం, సీనియర్ నాయకులు, ఆంగోత్ వెంకన్న, దబ్బా శ్రీనివాస్, తాళ్లపల్లి రాము, పగిడిపాల వెంకటేశ్వర్లు,బండి ఉదయ్,బాలబోయిన వీరబాబు, జోగి మహేష్,గవిని మహేష్,సందీప్, ఇక్కడ సీతారామరాజు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## అకాలవర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్**

**ములుగు జిల్లా బ్యూరో (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులు,వడగండ్ల తో కూడిన అకాల వర్షాలతో జిల్లా వ్యాప్తంగా రైతన్నలు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకునేందుకు తక్షణ సాయం అందించాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు భూక్య జవహర్ లాల్ డిమాండ్ చేశారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలో జవహర్ లాల్ మాట్లాడారు. ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు పంటచేతికి వచ్చిన దశలో అకాల వర్షాలు తీవ్రంగా నష్టం చేశాయన్నారు. వరి, మిర్చి,మొక్కజొన్న,అరటి,మామిడి,బొప్పాయి ఇతర పంటలు వేసిన రైతులు అప్పులపాలయ్యే పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అప్పుల ఊబిలో ఉన్నామని చెప్పి ఐదేళ్ల పాలించే విధంగా ఉందని అన్నారు. పంట నష్టపోయిన రైతుల వివరాలను పక్కాగా నమోదుచేసి వారికి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి సీతక్క ములుగు జిల్లాలోని పలు మండలాల్లో నష్టపోయిన పంటలను పరిశీలించారని,తన పాలనా కాలంలో వారికి పరిహారం అందిస్తే గొప్ప విషయమ ని అన్నారు. నష్టపోయిన రైతులకు పరిహారం అంది స్తామని అధికారంలో ఉన్న మంత్రులు ,ఎమ్మెల్యేలు హామీఇస్తున్న రైతులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పథకాలను రాష్ట్రంలోని రైతులకు అందేలా చూడా ల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అప్పుడే ప్రతి రైతుకు న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ములుగు జిల్లా వ్యాప్తంగా అకాలవర్షాలతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా అధికారులను అప్రమత్తంచేసి తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకోవాలని జవహర్ లాల్ కోరారు.



## ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు

భీమదేవరపల్లి ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి



మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు గత 30 సంవత్సరాల క్రితం మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాల వర్గీకరణ కోసం ఏర్పడి 30 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఎన్నో అవమానాలు అడ్డంకులు నిర్బంధాలు అరెస్టులు జైలు జీవితాలు గడిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటంలో కొంతమంది మాదిగ బిడ్డలు అమరులైనారు. షెడ్యూ కులాల వర్గీకరణ కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేసి ఈరోజు వర్గీకరణ సాధించుకున్న సుప్రీంకోర్టు ఎవరి రాష్ట్రం వాళ్లు షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిన దాన్ని కట్టుబడి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణ చేసినందుకు గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అటువంటి క్రమంలో గాంధీ నగర్ గ్రామంలో విజయోత్సవ ర్యాలీ చేసి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పెల్లి రాజయ్య, తాళ్ల పెల్లి సారయ్య, కేతిరి లక్ష్మారెడ్డి, తాళ్లపల్లి రవీందర్, తాళ్ల పెల్లి ఆశీర్వాదం, తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్లపల్లి విద్యాసాగర్, తాళ్ల పెల్లి అరవింద్, తాళ్ల పెల్లి పవన్ కుమార్, తూముల శ్రీకాంత్ ,తాళ్ల పెల్లి అశోక్ ,దప్పు కళాబృందం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్



భీమదేవరపల్లి ఏప్రిల్ 9 ప్రజాజ్యోతి...

బి ఆర్ ఎస్ రజితోత్సవ మహాసభను విజయవంతం చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం వెంకట సాయి గార్డెన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో అవమానాలు,మరెన్నో అవహేళనలు,అన్నిటినీ అధిగమించి..స్వరాష్ట్రాన్ని సాధించుకున్న 4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసినసగర్వంగా నిలిపిన జెండా గులాబీ జెండా అన్నారు. ఈ నెల 27న మన ఇంటి పార్టీ పండుగను స్వచ్ఛందంగా తరలుదాం,విజయవంతం చేద్దాం అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలి. మండలం నుండి 20,000 మందికి తగ్గకుండా తరలి వెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగ రవి, మాజీ ఎంపీపీ సంఘ సంపత్, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫొద్దీన్, సల్వాల తిరుపతి, కొండ్ర రజనా చారి,గూడ రాజు కుమార్, శాంతి కుమార్, శనిగరపు సదానందం, అప్పని బిక్షపతి, మాడుగుల అశోక్, కండే సుధాకర్, మండల యూత్ అధ్యక్షులు ఎర్రోజు వినయ్, కొడారి శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ మర్రి మల్లేష్, గుడికందుల రాజు, పూర్ణచందర్, తాళ్లపల్లి కుమార్, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశాభివృద్ధి

**కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలి**
**బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్**

గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 09

ప్రధాని మోడీ నేతృత్వంలోనే దేశాభివృద్ధి జరిగిందని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పథకాల ఉపయోగాన్ని ప్రజలకు వివరించాలని బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ అన్నారు. బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ క్రియాశీల కార్యకర్తల సదస్సుకు ముఖ్య అతిధిగా బీజేపీ క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపూరి రాజమౌళి గౌడ్ హాజరై మాట్లాడుతూ. "గత 11 సంవత్సరాల్లో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో 5వ స్థానం దక్కించుకుందని కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ప్రజల శ్రేయస్సుకు కృషి చేస్తోందని అన్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో "గావ్,బస్తీ చలో" అభియాన్ నిర్వహించాలని సూచించారు. అధ్యక్షుడు నవీన్ రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "జై బీమ్ - జై బాపు జై రాజ్యాంగం" కార్యక్రమం ఓ దొంగ నాటకం లాంటిదని ఆయన విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అనేక మార్లు సవరిస్తూ. ఆయనను ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించడమే కాకుండా న్యాయశాఖ మంత్రిత్వానికి రాజీనామా చేయించేలా చేసిందని 1975లో ఇందిరాగాంధీ స్వార్థానికి ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అవమానించి౦దని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మిట్ట కుమార్, సీనియర్ నాయకులు మాధవరావు, సమ్మిరెడ్డి, పున్నం చెందర్, మంద మహేష్, ఆకుల శ్రీను, రాజ నర్సు సమ్మయ్య, నరేష్, కృష్ణ రెడ్డి, రాజశేఖర్, అశోక్, రమేష్, సంపత్, వేముల రమేష్, దేవేందర్, నరేందర్ సాయి, భిక్షపతి, మహిళా నాయకులు భారతమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# టైలరింగ్ హబ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి

**-నగర మేయర్ గుండు సుధారాణి**
**-కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో సమావేశం**

వరంగల్ సిటీ, ఏప్రిల్ 9(ప్రజాజ్యోతి):

ఇందిర మహిళా శక్తి పథకం క్రింద గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో టైలరింగ్ హబ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా విభాగానికి చెందిన కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో మేయర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా దుస్తులు కుట్టడానికి వీలుగా కటింగ్ చేసి అందించడం పాటు కాజా బట్టన్స్ కుట్టి అందించే మిషన్ లను బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో ఒక్కొక్కటి చొప్పున టైలరింగ్ హబ్ లను(ఒక్కో యూనిట్ రూ. 20 లక్షల వ్యయంతో) బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" స్కీంలో భాగంగా ప్రభుత్వం వరంగల్ జిల్లాకు మిర్చి ప్రొడక్ట్ ఎంపిక చేసి కోటి రూపాయలు మంజూరు చేసినందున మిర్చి పౌడర్ యూనిట్ స్థాపించుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మేయర్ సూచించారు. అదేవిధంగా స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటు చేయుటకు గాను ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేసినందునఎన్ఐటి వద్ద స్ట్రీట్ ఫుడ్ యూనిట్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని అన్నారు. జీడబ్ల్యుఎంసి పరిధిలోని స్వయం సహాయక మహిళా బృందాలకు (ఎస్ హెచ్ జీ) బల్దియా ఆధ్వర్యం లో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వారికి సారీ రోలింగ్ టైలరింగ్ టై అండ్ డై మగ్గం వర్క్ లు హ్యాండ్ ఎంబ్రాయిడరీ లకు సంబంధించి బల్దియా పరిధిలోని కమ్యూనిటీ హాల్ ల యందు వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గానికి 10, వరంగల్ (తూర్పు) నియోజకవర్గానికి 10, వంర్ధన్నపేట నియోజకవర్గాని కి 6, పరకాల నియోజకవర్గానికి 3 సెంటర్ల చొప్పున ఏర్పాటు చేయాలని, ఇట్టి శిక్షణను ఎస్ హెచ్ జీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రేటర్ నగర పరిధిలో ఖాళీగా ఉన్న ప్రదేశాల్లో పండ్లను ఇచ్చే మొక్కలను నాటి వాటి నిర్వహణను ఎస్ హెచ్ జీ లు చూసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని హార్టికల్చర్ అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అలివేలు హార్టికల్చర్ అధికారులు రమేష్, లక్ష్మారెడ్డి, టీఎంసీ రమేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీలత, సఫియా, రమ, సకినాల రమేష్, నాగరాజు రాజ్, కుమార్ అలీ, పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం



నడికూడ, ఏప్రిల్-08(ప్రజాజ్యోతి):

పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 27న ఎల్కతుర్తి లో నిర్వహించనున్న బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా సన్నాహక సమావేశం హుజురాబాద్ రోడ్ లోని నడికూడ,చౌటుపర్తి క్రాస్ దగ్గర లోని మారుతి గార్డెన్స్ లో నడికూడ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు) ఆధ్వర్యంలో అన్ని గ్రామాల బి.ఆర్.ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకుల తో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భముగా బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు) మాట్లడుతూ బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభకి సంబంధించి జన సమీకరణ మరియు తదితర అంశాల పై కార్యకర్తల కి, నాయకుల కి దిశానిర్దేశం చెసి అదే విధంగా బి.ఆర్.ఎస్ రజతోత్సవ సభ నీ విజయవంతం చేయటానికి కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలు కూడా తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, నడికూడ మండల అబ్జర్వర్ కోరే రమేష్, సమన్వయ కమిటి సభ్యులు మేడిపల్లి శోభన్, భీముడి నాగిరెడ్డి, మచ్చ రవీందర్, చందా కుమారస్వామి,మండల యూత్ నాయకులు పోచంపల్లి రఘు ,సురాబు శ్రీకాంత్, గుడికందుల శివ,దురిశెట్టి వెంకటేష్ (రేవంత్),దండు సుధాకర్ వివిధ గ్రామాల అధ్యక్షకార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**-గిట్టుబాటు ధరలు ఇచ్చి ప్రభుత్వమే ప్రతి గింజ కొంటుంది...**
**- కోడకండ్ల వ్యవసాయ కమిటీ చైర్మన్ అండాలు**



కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 09(ప్రజా జ్యోతి):

రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కోడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు శ్రీరాములు అన్నారు. బుధవారం మండలంలోని గిర్ని తండా, మొండ్రాయి,రంగాపురం, నర్సింగాపురం గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ల ఆదేసుసారం ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ప్రారంభించారు. వ్యవసాయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ... రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోకుండా ఐకెపి సెంటర్లో ధాన్యం విక్రయించాలనీ అన్నారు. ప్రతికింటాకు 500 చొప్పున బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రాపాక సత్యనారాయణ,సురేష్ నాయక్,రాజేష్ నాయక్,నల్ల శ్రీరాములువ్యవసాయ కమిటీ డైరెక్టర్లు,సభ్యులు ఏ పి ఓ,సీసీ, సీఏ,మహిళా సంఘాల లీడర్లు,రైతులు పాల్గొన్నారు.